①

05-10-2022

విజయదశమి వేడుకలు,

విజయవాడ.

భక్తులు, అభిమానులతో సహా, అందరికీ విజయదశమి శుభాకాంక్షలు. ఆత్మీయతా ఆశీస్సులు.

ప్రకృతి ఉపయోగం, దానికి, వినియోగార్హతను కలిగించి, కల్పించి తత్ వినియోగిగా, జీవకోటిలోనే, మనిషికి ప్రత్యేకత ఉంది. విషయ జ్ఞాన స్ఫూర్తి, ప్రగతిభావం, అందుకు సారధ్యం.. జీవన పోరాటం, జీవిత ఆరాటం, మనిషి జ్ఞాన ప్రజ్ఞత, విజ్ఞత, ప్రకృతి, సద్వినియోగ ప్రయోగ కారకాలు.

వెలుగు కాంతిలో, చీకటి లేదు. ఆకార నిరోధమే, నీడగా, ఛాయగా, చీకటికి కారణం. అలాగే, జ్ఞానంలో, అజ్ఞానం లేదు. జ్ఞాన వినియోగ వికృతే, అజ్ఞాన, ఫలితం. జ్ఞానానికి సంబంధించి తెలియటమే, పూర్తి జ్ఞానం కాదు. జ్ఞాతం - జ్ఞానం, అలాగే, అజ్ఞాతం - అజ్ఞానం. వీటి మధ్య గల, అసలు 'ఎరుక, (Wisdom. Sagacity) కావడమే, సత్యజ్ఞానం, అదే, ఆధ్యాత్మిక బీజం.

ఆకార పదార్ధ, అశాశ్వత, నిరాకార శక్తి శాశ్వత లోనిదే! అలాగే, ఆకారసృష్టి పదార్ధ (ప్రొజక్టైల్) (ఎంబాడీడ్ ఎనర్జీ) సంబంధ, ప్రత్యక్ష, పరోక్ష రీతి, గోచరమవుతున్నా, డార్క్ మేటర్‌గా, రిజక్ట్ మేటర్ గా, పిలవబడుతున్న, అజ్ఞాత మేటర్, విశ్వసృష్టిలోనే ఉంది. అదే, జ్ఞాత-అజ్ఞాత; జ్ఞాన-అజ్ఞాన, బంధం, సంబంధం; విశ్వవ్యాప్తం, చలన శాశ్వత. (The trans - mutation and of its transitional Universal Eternity).

ప్రకృతి -పురుష జీవ పదార్థం (ప్రొటోప్లాజమ్), జీవం (life/Vitality), జీవి (Living creature) (mostly the humankind). యూనిటీ బేస్ సృష్టి పదార్థం నుండి, ఇవల్యూషనరీ, కన్‌వర్టబుల్, జీవ పదార్ధ, డైవర్‌సిటీ, తద్వారా, పంచభూత, మల్టీ ఫేరియస్ అండ్ వేరియస్ రుతు లక్షణాలతో, ప్రకృతి - పురుషతో, భూగోళ ఉనికి.

05-10-2022

విజయదశమి వేడుకలు,

విజయవాడ.

సీడ్‌లోని జీవపదార్ధ సూక్ష్మత విస్తరణ వ్యాప్తతే, వృక్ష ఉనికి, అలాగే, జీవి పరమ సూక్ష్మత అండం ఫలదీకరణే, జీవజాతి నిర్ధారణ. కనుక విత్తనంలో లేనిది, వృక్షంలో వుండే అవకాశం లేదు. (సీడ్-బ్రీడ్ భేదం వేరు) అలాగే, అండ ఫలదీకరణలో లేని, వాటికి జీవిలో స్థానంలేదు.

**Besides, the environmental exteriority, being influenced by the circumstances, the interiority inherent property inspirate demeanour and the conduct of a person.**

శక్తిచేతన, అంతర పరివర్తన క్రమంలో, సృష్టిపదార్ధ, ప్రకృతి పురుష, జీవజాతుల జీవన జీవిత, ద్వంద్వం ఫలితంగా, అనుకూల ప్రతికూల, అనివార్యత, అంతర్గత, సహజ మార్పులతో, సృష్టివ్యాప్తి, జరుగుతూనే వుంది.

జీవిత ద్వంద్వం, కేవలం, మనిషికే పరిమితం కాదు. జీవం కలిగిన ప్రతిదానితో పాటు, నిర్జీవ పదార్ధ అంతర్గత, క్రమానుగత, సహజ మార్పు, జరుగుతూనే వుంటుంది. అయితే, విషయ జ్ఞాన ప్రత్యేకతను కలిగిన పంచభూత ప్రకృతి సహజ అంతర్గత మార్పును, తనకు అనుకూలతగ మార్చుకోవడం తద్వారా సామాజిక వ్యవస్థల వృద్ధితో, మానవజాతి, సంస్కృతి. నాగరికత, వివిధ రీతులుగా వుంది. దీనిలో భాగంగానే, మంచి-చెడు, జీవన-జీవిత, ద్వంద్వయేర్పాటుంది.

ప్రకృతి సహజ, ఋతుధర్మ అనుకూల, ప్రతికూల, అనుభవం, తప్పనిసరి. అయితే, వ్యక్తి, కుటుంబ, సామాజిక 'బేస్'గా, జీవన జీవిత ద్వంద్వం, కాలగమన అనుకూలతకు తగినట్లుగా మనిషి ఏర్పాటేసుమా!ఫలితంగా, మనిషి సామాజిక జీవితం, ప్రాంతీయత నుండి, దేశీయత వరకు, మల్టీఫారియస్‌గా, వేరియస్‌గా వుంది. ప్రకృతి డైవర్సిటీ, అందుకు తోడ్పాటు. బహుశా, మానవ చరిత్రలో, యుగాల విభజన భావం అదేకావచ్చు. తద్వారా మనిషి వలన - మనిషిచేత - మనిషి కొరకే...

05-10-2022

విజయదశమి వేడుకలు,

విజయవాడ.

అనే వాస్తవరీతి, మనిషి వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవిత, స్వరూప స్వభావం, ప్రతియుగంలోనూ అప్పటికి, తగిన విధంగా, మార్పు జరుగుతూనే వుంది.

శరీర పోషణ, రక్షణకు, అవసర జ్ఞానంతో, ప్రకృతి వినియోగం, మనిషితో పాటు, ప్రతి జీవికి నిత్యకృత్యం. అందుకు, కర్త-క్రియ-అనుభవ విభజనగ, శరీరమే, ఉపయోగం. అందుకు అవసరమైన, విషయజ్ఞాన, క్వాంటిటీ, క్వాలిటీ, వివిధ రీతుల వినియోగ, ప్రామాణికం. భాహ్య అంతర్గత, వివిధ అవయవాల కూర్పుతో, శరీరం, తన జీవక్రియను, తానుగ నిర్వాహణను సాగిస్తోంది. ఈ క్రమంలో, శరీర పంచేద్రియాల, స్వర్శజ్ఞానంతో, పంచభూత స్వీకరణను విసర్జనగ, 'ఇన్ అండ్ అవుట్'గ, నిత్యం జరిగే జీవక్రియతో, జీవన జీవిత ఉనికి ఉంటుంది. అందుకు తాను అనుకునే 'సెల్ఫ్' (పర్సన్) "తనది" అనిపించే, భావం. భావన! ఇదే, సజీవ చలన, స్వర్శజ్ఞాన (కాన్షస్-సబ్‌కాన్షస్‌నెస్) 'మనసు'గా జీవన, జీవిత సంబంధ ద్వంద్వ అనుభవ, అనుభూతి.

తయారీలోనే, వస్తువు క్వాంటిటీ, క్వాలిటీ, ఆకార డిజైన్, వుంటాయి. నిర్జీవ పదార్థం కనుక, దరిమిలా, మరో మార్పుకు, అవకాశం, వుండదు. కాని, జీవపదార్థ తయారీ భిన్నంగా వుంటుంది. గ్రోత్, పేర, సహజ మార్పు అనివార్యం. శరీరానికి సంబంధించి, బాహ్య అంతర్గతకు కూర్పుకు, మార్పు, తప్పనిసరి. దీనిలో సహజరీతి, క్రియాసాధన, రూపమార్పులుంటాయి. ఆదిమ, ఆధునిక, పరిణామ, పరివర్తనకు, మనిషికి గల ఇనోవేషన్, ఇంట్యూషన్, కారణం. అయితే నిర్మాణ, నిర్మూలన, ప్రకృతిలోనివే సుమా. అందుకు తగిన విధంగా మనిషిజ్ఞాన విచక్షణ, సహజ నిర్మాణాత్మతకు కారణం.

**05-10-2022**

**విజయదశమి వేడుకలు,**

**విజయవాడ.**

మనిషి జీవన పోరాటం, జీవిత ఆరాటంలో కాజ్ అండ్ ఎఫెక్ట్‌కు సంబంధించి, మంచి-చెడు, ద్వంద్వంలో, సమస్య - పరిష్కారంలో, మనిషి, బాధ్యత, సాధ్యత, అధికం. ప్రకృతి రుతువైపరీత్యాలకు కూడా, ప్రకృతి సహజతకు, భంగం కలిగించడంలో కూడా, పరోక్షరీతి, మనిషి కారణమే. సహజ విరుద్ధ క్రియ ఏదైనా, సఫలం కాదు, ప్రమాదం కూడ.

మంచి-చెడు మధ్య ఉన్నది మనిషే సుమా! ద్వంద్వమూలం, ఒకటే! ఫోర్స్, రెసిస్ట్, రెండింటిలో ఉన్న ఫోర్స్ ఒకటే! ఫంక్షనల్ డివిజన్‌గా, పరస్పర విరుద్ధం. ప్యూర్ ఎనర్జీ, చేతన శక్తి, చలన పరివర్తనే, సృష్టి పదార్ధం. పదార్ధ పరిణామ ఫలితమే, ఆకార జీవసృష్టి కనుక, నిర్జీవ, జీవ ఆకార ఆధారం, శక్తి సూక్ష్మతే!

తత్వవ్యక్తతగా, విశ్వశక్తిని, స్త్రీశక్తిగా భావించబడుతోంది. ప్రకృతి-పురుష భావం కూడ అదే! కనుక, సృష్టిలో దుష్టత శిష్టతలోనిదే! దాని సంహారమూ, శిష్టతతోనే! పురాణప్రామాణికంగా, లోక కంటకుడు, నరకాసురుని జన్మకు, సంహారానికి కూడా అవతార శక్తి శిష్టతే హేతువైంది. అలాగే మహిషాసుర మర్ధినిగ, నవశక్తి సహిత, పరమేశ్వరి, స్త్రీ, శక్తే సుమా! దసరా, దీపావళి, తత్సంబంధ, పురాణ స్మృతులు. దుష్ట సంహార, వేడుకలు. దుష్టతపై, శిష్టత గెలుపుకు సంకేతం.

జీవితంలో మంచి-చెడు, శిష్టం-దుష్టం మధ్య, నిత్యపోరాటంలో, తుదివిజయం, మంచికే! మనిషిదే! అందుకు, శరీర ఆరోగ్యంతో పాటు బుద్ధి కుశలత (Ingenuity) ఆత్మ విశ్వాసం, ఆత్మశక్తి,(Super natural power) అవసరమవుతాయి. అందుకు శక్తి సాధన మార్గాలు, విధానాలు, అనుసరణీయం.

సర్వేజనాశ్రేయోభవంత్

అందరికీ ఆత్మీయ శుభాకాంక్షలు

(ViswaSphoorthi)